క్లుప్తంగా

నాటి కళలను ప్రోత్సహించాలి


వేంకటేశ్వరస్వామి వేషధారణలో కళాకారుడు

కొత్తపల్లి: గత వైభవం అపూర్వం. నాటి రోజుల్లో వేషాలు వేస్తే ప్రజలు బ్రహ్మరథం పట్టేవారు. ప్రస్తుతం ఈ కళకు ఆదరణ తగ్గిపోయింది. దీంతో తమ జీవనం దుర్భరంగా మారిందని పగటి వేషాలు వేసే కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంక్రాంతి నేపథ్యంలో పలు గ్రామాల్లో వీరు సందడి చేస్తున్నారు. రాగయుక్తంగా పద్యాలు ఆలపిస్తూ పౌరాణిక పాత్రలతో గ్రామాల్లో తిరుగుతున్నారు. పెద్దాపురానికి చెందిన కళాకారులు మాట్లాడుతూ సుమరు 15 మంది బృందం సంక్రాంతి రోజుల్లో పగటి వేషాలు వేస్తూ, మిగిలిన రోజుల్లో బుర్రకథలు చెబుతామన్నారు. ప్రస్తుతం సమాజంలో మార్పులు రావడంతో తమ కళకు ఆదరణ తగ్గిందని, చివరి రోజున గ్రామస్థులు ఇచ్చే బహుమతులు స్వీకరిస్తామన్నారు. ఆదరణ తగ్గిన తమ కళకు ప్రభుత్వం ప్రోత్సాహం అందించాలని, ప్రభుత్వ పథకాలు అందజేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

కోడి పందేలపై నిఘా పెట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

సామర్లకోట: మండల పరిధిలో ఆయా గ్రామాల్లో నిర్వహించే కోడి పందాలపై నిఘా పెట్టాలని తహసీల్దార్ కొవ్వూరి చంద్రశేఖరరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలకు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. సంక్రాంతి సందర్భంగా కోడి పందేలు, జూదం నిర్వహించడానికి వీలు లేదని గ్రామాల్లో దండోరా వేయించాలని సూచించారు. కోడి పందేల శిబిరాలు ఏర్పాటు చేస్తే సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ పద్మజారెడ్డి, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ వై.శ్రీనివాసు, పరిపాలనాధికారి సతీష్‌బాబు పాల్గొన్నారు.

మినీ గోకులాలతో గోసంరక్షణ

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్


కుమారపురంలో మినీ గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న పవన్ కల్యాణ్

పిఠాపురం: రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలను ప్రారంభిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గం, కుమారపురంలో మినీ గోకులాన్ని ఆయన ప్రారంభించి రూ 1.85 లక్షల ఉపాధి నిధులతో దీన్ని నిర్మించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను ఆయన ఇక్కడ నుంచే లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాలు నిర్మించి చేసి రికార్డు సృష్టించామన్నారు. గోమాతను పూజించి, పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. కార్యక్రమంలో కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, పౌరసరఫరాల కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

సామర్లకోట అధికారుల ఫోన్ నంబర్లు

మున్సిపాలిటీ


మున్సిపల్ కమిషనర్	98499 05808
మున్సిపల్ మేనేజర్	98499 07118
మున్సిపల్ డీఈ	96769 68282
మున్సిపల్ ఏఈ	98499 07122
మున్సిపల్ ఆర్వో	98499 07120
మున్సిపల్ ఆర్ఐ	90146 00920
మున్సిపల్ టీపీఓ	98499 07123
శానిటరీ ఇన్‌స్పెక్టర్	77024 48282
అకౌంట్స్ ఆఫీసర్	98499 02447

ప్రభుత్వాస్పత్రి

సూపరింటెండెంట్	80082 88125
పశు సంవర్థక శాఖ ఏడీ	94418 60299
తహసీల్దార్	98499 03876
ఎంఈఓ-1	85558 71069
ఎంఈఓ-2	94410 73418
ట్రాన్స్‌కో ఏడీఈ	94408 12600


ప్రత్యేక అలంకరణలో కుంతీమాధవస్వామి వారు


పిఠాపురం తిరుమల తిరుపతి దేవస్థానములు వేంకటేశ్వరస్వామి వారు


గొర్సలో స్వామివారికి అభిషేకాలు చేస్తున్న అర్చకుడు


మాండవ్యనారాయణ స్వామి


ఉత్తర ద్వార దర్శనంలో స్వయంభూ తిరుపతి శృంగార వల్లభుడు


పిఠాపురం వేణుగోపాల స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

కన్నుల వైకుంఠం

- తెరుచుకున్న ఉత్తర ద్వారాలు
- వైభవంగా ముక్కోటి ఏకాదశి
- ఆలయాలకు పోటెత్తిన భక్తులు
- స్వామివారికి విశేష పూజలు


పిఠాపురం కుంతీమాధవస్వామి వారి గ్రామోత్సవం

పిఠాపురం: ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం వైష్ణవాలయాల్లో గోవింద నామస్మరణ మార్మోగింది. ధనుర్మాసంలో వచ్చే ముక్కోటి ఏకాదశి రోజున వైష్ణవాలయాల్లో దేవతలు భువి నుంచి దివికి దిగివస్తారనే నమ్మకంతో ఉత్తర ద్వారాలు తెరుస్తారు. తెల్లవారు జామున 2 గంటల నుంచి ఉత్తర ద్వారాలను తెరవడంతో భక్తులు ఆ వైపు నుంచి స్వామివారి దర్శనానికి అధిక ప్రాధాన్యమిచ్చారు. పంచ మాధవ క్షేత్రాలలో ఒకటైన పిఠాపురంలో కొలువైన కుంతీ మాధవస్వామి ఆలయంలో స్వామి వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. సుమారు 50 వేల మంది స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. వైకుంఠద్వార దర్శనం రాత్రి 9 గంటల వరకు కొనసాగించారు. స్థానిక రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, సీతారామాంజనేయ స్వామి, గొల్లప్రోలు వేంకటేశ్వర ఆలయాల్లో ఉత్తర ద్వార దర్శనంతో పాటు దశావతారాల పూజ, నిత్య దేవతార్చన చేశారు. స్థానిక టీటీడీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. సుమారు 15 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకోగా బారీ అన్నదానం చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

మాండవ్య నారాయణుని దర్శనానికి..

సామర్లకోట: పట్టణ పరిధిలో పురాతన విష్ణు ఆలయమైన శ్రీదేవి,భూదేవి సమేత మాండవ్య నారాయణస్వామి ఆలయంలో భక్తులు పోటెత్తారు. తెల్లవారు జామున స్వామి వారికి పంచామృతాలలో అభిషేకాలు చేశారు. ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనానికి భక్తులు బారులు తీరారు. అర్చకులు రవికుమార్ ఆచార్యులు రఘురామాచార్యుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. భక్తులకు చక్కెరపొంగలి, పులిహోర ప్రసాదాలను అందజేశారు. 23వ వార్డు కౌన్సిలర్ సేపెని సురేష్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అధ్యక్షురాలు సేపెని రూప ప్రసాద వితరణ చేశారు. వేట్లపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త పెండ్యాల నాగేశ్వరరావు, పారిశ్రామిక వేత్త దేశిన సత్యనారాయణ, వల్లూరి శేఖర్ భక్తులకు సేవ లందించారు. పెద్దాపురం రోడ్డులో విఘ్నేశ్వర థియేటర్ ఎదుట రాధా సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో భక్తులు స్వామి వారిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు నమ్మి శ్రీనివాసు ఆధ్వర్యంలో భక్తులకు సేవలందించారు. పట్టణ పరిధిలోని జగదీశ్వరస్వామి ఆలయం, పాత సామర్లకోటలోని వేంకటేశ్వరస్వామి తదితర ఆలయాలు భక్తులతో పోటెత్తాయి.


గొల్లప్రోలులో వేంకటేశ్వరస్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

పెద్దాపురంలో..

పెద్దాపురం: స్థానిక మెయిన్‌రోడ్డు వెంకటేశ్వర ఆలయం వద్ద ఉత్తర ద్వారం నుంచి స్వామి వారి దర్శనాలు కల్పించారు. జి.రాగంపేట వేణుగోపాల స్వామి, కట్టమూరు కేశవపట్టాభి స్వామి ఆలయాల్లో భక్తులు అభిషేకాలు, పూజలు నిర్విహించారు. అనంతరం మెయిన్‌రోడ్డులో అఖండ దీపారాధన నిర్వహించారు. తొలి తిరుపతి స్వయంభూ శృంగారవల్లభ స్వామి ఆలయంలో ఈఓ వడ్డి శ్రీనివాస్, సర్పంచ్ మొయిళ్ల కృష్ణమూర్తి, ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వేల సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.


ప్రత్యేక అలంకరణలో శృంగార వల్లభుని ఆలయం

కాండ్రకోట గీతా సంఘం ఆధ్వర్యంలో

మండలంలోని కాండ్రకోట గీతా సంఘం ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి, గీతా జయంతిని పురస్కరించుకుని గోపూజ, నగర సంకీర్తన నిర్వహించారు. అనంతరం గోవుతో ఊరేగింపు చేశారు. గ్రామంలో నగర సంకీర్తనతో ఉలిమేశ్వరం, చదలాడ మీదుగా తిరుపతి శృంగార వల్లభ స్వామి సన్నిధి వరకు పాదయాత్ర చేశారు.

కొత్తపల్లిలో..

కొత్తపల్లి: స్థానిక రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి, కొండెవరం, ఉప్పాడ, కోపపాపపేటలోని వేంకటేశ్వరస్వామి, రమణక్కపేట విజయ జనార్ధనస్వామితో పాటు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఎండపల్లి, గోర్సలోని రామాలయం వద్ద త్రయాహం నిర్వహిస్తున్నారు. భక్తులు స్వామి వారిన్ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఉప్పాడలో అన్న సమారాధన

ఉప్పాడలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్న సమారాధన 3 వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారు.


శృంగారవల్లభుని దర్శనానికి వెళ్తున్న భక్తులు


పిఠాపురం కుంతీమాధవస్వామి ఆలయంలో బారులు తీరిన భక్తులు


మాండవ్య నారాయణుని దర్శనానికి వెళ్తున్న భక్తులు

ఉత్సాహంగా సంక్రాంతి సంబరాలు

కొత్తపల్లి: మండల పరిధిలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. పాఠశాల ఆవరణంలో భోగి మంట వేశారు. స్థానికంగా ఉన్న వీవీఎస్ విద్యా సంస్థల కరస్పాండెంట్ అనిసెట్టి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు. విద్యార్థులు అష్టలక్ష్ములుగా, హరిదాసు ఆకట్టుకున్నాయి. అలాగే అన్నదాతల్లా వరినాట్లు వేశారు. పిల్లలకు భోగిపళ్లు పోశారు. కార్యక్రమంలో పాఠశాల, డైట్ కాలేజీ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

శాంతివర్ధనలో..

పెద్దాపురం: మండలంలోని పులిమేరు శాంతివర్ధన విభిన్న ప్రతిభావంతుల పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు రాయవరపు వీరబాబు, సత్య దంపతుల ఆధ్వర్యంలో విద్యార్థులు హరిదాసు వేషధారణతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఏఓ వేణు, కో-డైరెక్టర్లు శాంతివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

సామర్లకోట: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. సీఐ కృష్ణభగవాన్ వీటిని ప్రారంభించారు. కళాశాల విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీలా శ్రీదేవి, కౌన్సిలర్


భోగి మంట వద్ద విద్యార్థుల కోలాహలం


ముగ్గులను పరిశీలిస్తున్న సీఐ, ప్రిన్సిపాల్


ముగ్గులు వేసిన విద్యార్థులు

ఆదాయ మార్గాలపై శ్రద్ధ చూపండి

- వాడీ వేడిగా కౌన్సిల్ బడ్జెట్ సమావేశం
- అనధికార కుళాయిలను రెగ్యులర్ చేయాలి
- రూ.3.34 కోట్లతో మిగులు బడ్జెట్ ఆమోదం

సామర్లకోట: మున్సిపల్ బడ్జెట్ సమావేశం వాడీ వేడిగా జరిగింది. శుక్రవారం చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర, ప్రత్యేక సమావేశాలు జరిగాయి. ప్రత్యేక సమావేశంలో గతంలో వాయిదా పడిన అంశాలను తిరిగి అజెండాలోకి తీసుకురావడంపై వివరణ ఇవ్వాలని సేపెని సురేష్ కోరారు. బడ్జెట్‌పై చర్చ సమయంలో మున్సిపల్ ఆదాయంపై అధికారులకు శ్రద్ధ చూపడం లేదని వైస్ చైర్మన్ ఊబా జాన్‌మోజెస్, నేతల హరిబాబు, పాగా సరేష్‌కుమార్, సేపెని సురేష్ ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్రకటన బోర్డులు, అక్రమ కుళాయిలపై ఆదాయం వచ్చేలా చూడాలని కోరారు. కమిషనర్ కారుకు మున్సిపల్ వర్కర్‌ను డ్రైవర్‌గా తీసుకోవడం తగదని, ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదని వారు ప్రశ్నించారు. దీంతో కమిషనర్ బదులిస్తూ ఈ విషయం తనకు తెలియదని, వెంటనే మారుస్తామని చెప్పారు.

సాధారణ నిధుల నుంచి చేసే ఖర్చులపై సీ బిల్లులు చూపడం లేదని సభ్యులు ధ్వజమెత్తారు. వెనుకకుపోయిన గడప గడపకు నిధులు మున్సిపాలిటీ పరిధిలో గడప గడపకు కార్యక్రమానికి వచ్చిన నిధులు రూ.30 లక్షలు వెనుకకు పోయాయనడం వింతగా ఉందని వైస్ చైర్మన్ మోజెస్, సభ్యులు నేతల హరిబాబు, చల్లపల్లి వెంకటసత్యనారయణ పాగా సురేష్‌కుమార్ ధ్వజమెత్తారు. శానిటరీ వర్కర్ల నియామకానికి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సభ్యులు సేపెని సురేష్, పిట్టా సత్యనారాయణలు సూచించారు.

రూ.3,34 కోట్లతో మిగులు బడ్జెట్ ఆమోదం

2024-25 ఆర్థిక సంవత్సరానికి రూ.3,34,26,722 మిగులుతో బడ్జెట్‌ను ఆమోదించారు. ప్రారంభ నిల్వ రూ.16,23,23,367గా, ఆదాయం రూ. 22,34, 66,838, ఖర్చు రూ.28,78,71,00గా చూపారు. దాంతో ఆ సంవత్సరంలో మిగులను రూ.9,79,19,205గా చూపారు. ఈ ముగింపు నిల్వను 2025- 26 ఆర్థిక సంవత్సరంలో ప్రారంభ నిల్వగా చూపుతూ, ఆ సంవత్సరంలో రూ.29,91,93,517ఆదాయం రూ.36, 36,86,000 వ్యయంగా చూపారు. దాంతో రూ.3,34,26,722 మిగులును సభ్యులు ఆమోదించారు.

మున్సిపల్ కార్మికులకు దుస్తుల పంపిణీ

మున్సిపల్ కార్యాలయంలో పని చేసే పారిశుధ్య కార్మికులకు శుక్రవారం బట్టలు పంపిణీ చేశారు. సంక్రాంతిని పురస్కరించుకుని ఏటా పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ చేస్తున్నారు. ఈ మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ తదితరులు బట్టలు అందజేశారు.

పురస్కార గ్రహీతకు సత్కారం

గురుపూజోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న ఉర్దూ ఉపాధ్యాయుడు సయ్యద్ సైపుల్లాను శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ ఘనంగా సత్కరించింది. మున్సిపల్ అగస్త్యాన ప్రైమరీ స్కూల్‌లో ఉర్దూ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధి లో ఏకైక ఉర్దూ ఉపాధ్యాయుడు కావడం రాష్ట్ర స్థాయి పురస్కారాన్ని అందుకోవడంతో అతనిని మున్సిపాలిటీ తరుపున సత్కరిస్తున్నట్లు మున్సిపల్ వైస్‌చైర్మన్ ఊబా జాన్‌మోజెస్ తెలిపారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్‌పర్సన్ గోకిన సునేత్ర దేవి, కమిషనర్ ఎ.శ్రీదేవి, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.


మున్సిపల్ కార్మికులకు బట్టలు అందజేస్తున్న చైర్‌పర్సన్


సైపుల్లాను సత్కరించిన చైర్‌పర్సన్ తదితరులు

సమస్యలు పరిష్కరించాలి

బోట్‌క్లబ్(కాకినాడసిటీ): సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర వ్యవసాయ కో- ఆపరేటివ్ సొసైటీ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉద్యోగులు స్థానిక డీసీసీబీ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షుడు టి.వెంకటరామయ్య, ట్రెజరర్ పి.సత్యనారాయణ మాట్లాడుతూ సహకార సంఘాల్లో పనిచేస్తున్న సిబ్బంది అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్నారని, డిమాండ్ల సాధనకు అనేక సార్లు ఉద్యమాలు చేసినా తమకు సరైన న్యాయం జరగలేదన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ఉద్యోగులకు వయోపరిమితి 62 ఏళ్లకు పెంచాలని, వేతన సవరణ లేకపోవడంతో ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సహకార సంఘాలకు ఆదాయ పన్ను పూర్తిగా మినహాయించాలని, టీడీఎస్‌లో ఇబ్బందులు తొలగించాలన్నారు. అనంతరం డీసీసీబీ సీఈఓ ఆర్‌వీ నరసింహారావుకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్థానిక నాగమల్లితోట జంక్షన్ వరకూ సహకార సంఘ ఉద్యోగులు ధర్నా చేశారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25
12861	విశాఖ-కాచిగూడ	ప్రతి రోజు	20-59	21-00
22801	విశాఖ- చెన్నై	శుక్ర	21-18	21-20
12783	విశాఖ-సికింద్రాబాద్	ఆది	21-18	21-20
22869	విశాఖ-చెన్నై	సోమ	21-18	21-20
12898	భువనేశ్వర్-పుదుచ్చేరి	మంగళ	21-18	21-20
22879	భువనేశ్వర్-తిరుపతి	శని	21-38	21-40
22871	భువనేశ్వర్-తిరుపతి	ఆది	21-38	21-40
17244	రాయగడ-గుంటూరు	ప్రతి రోజు	22-39	22-40